



నగరంలో వృద్ధురాలి సంతోషం

పేదింటి పండుగ!

ఊరూ, వాడా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



అనంతలో బాబు, పవన్ పోస్టర్లకు క్షీరాభిషేకం

అనంతపురం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణాన్ని తలపించింది. పెంచిన పింఛన్ అందుకున్న లబ్ధిదారుల ఇళ్లలో జయహో చంద్రన్న నినాదం మార్మోగింది. చంద్రబాబు పేదింటి పెద్ద కొడుకయ్యాడంటూ లబ్ధిదారుల నుంచి దీవెనలు వెల్లువెత్తాయి. చేతిలోకి ఒక్కసారిగా పింఛన్ రూపంలో రూ. ఏడు వేలు రాగానే అవ్వతాతల మోములు మతాబుల్లా వెలిగిపోయాయి. కొందరు ఆనందంతో డ్యాన్సులు వేశారు. కొన్ని చోట్ల కేకులు కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. వాడ వాడలా చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. జిల్లాలో మొత్తం 2,87,032 మంది వివిధ కేటగిరీల పింఛన్‌దారులకు రూ.195.70 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా... సాయంత్రం 5 గంటల సమయానికి 2,51,827 మంది లబ్ధిదారులకు రూ.171.69 కోట్లు పంపిణీ చేశారు. అంటే 87.73 శాతం మందికి పింఛన్ పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో నిర్వహించడంతో... కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉదయం ఆరు గంటలకే ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

- రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఉరవకొండ, కౌకుంట్లలో అవ్వతాతలకు పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు. అవ్వతాతలతో ముచ్చటించారు.
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి, రాప్తాడు, కనగానపల్లి మండలం మామిళ్లపల్లి, చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలంలోని వెంకటాపురంలో లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును పంపిణీ చేశారు. వారితో కలిసి కేక్ కట్ చేశారు. ఆత్మకూరులో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్‌తో కలిసి అనంతపురం నగరంలోని పాతూరు, గుల్జార్‌పేట, సాయినగర్, రహమత్‌నగర్, మున్నానగర్, సున్నపుగేరి, నాయక్‌నగర్, ఆజాద్ నగర్ తదితర ప్రాంతాల్లో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. కేక్‌లు కట్ చేసి లబ్ధిదారులతో సంతోషాన్ని పంచుకున్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు లబ్ధిదారులతో కలిసి క్షీరాభిషేకం చేశారు.
- టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి అనంతపురం నగరంలోని రాజీవ్‌కాలనీ, మరాఠీ కాలనీ తదితర ప్రాంతాల్లో లబ్ధిదారులకు పింఛన్‌సొమ్ము అందజేశారు.
- గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ కసాపురంలో, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ గుంతకల్లు పట్టణంలో పింఛన్‌దారులకు పింఛన్ సొమ్ము అందజేశారు. గుత్తి పట్టణంలోని జంగాలకాలనీలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు.
- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్‌సొమ్ము పంపిణీ చేశారు. చంద్రబాబు పింఛన్‌సొమ్ము పెంచి తమ లాంటి వృద్ధులకు భరోసా కల్పించారని అవ్వతాతలు ఎమ్మెల్యేతో ఆనందంగా పేర్కొన్నారు. కేక్‌లు కట్ చేసి, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తన స్వగ్రామం సిద్దరాంపురంతో పాటు నార్పలలోని పప్పూరులో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, పుట్లూరు మండలంలోని మడుగుపల్లి, యల్లనూరు, శింగనమల, గార్లదిన్నె మండల కేంద్రాల్లో స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ల సొమ్మును పంపిణీ చేశారు.
- రాయదుర్గంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు భరత్‌తో పాటు స్థానిక నాయకులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.
- తాడిపత్రి నియోజకవర్గంలోనూ స్థానిక నాయకులు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జయహో చంద్రన్న అంటూ కీర్తించిన లబ్ధిదారులు

పంపిణీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

రూ. ఏడు వేలు చేతికందగానే అవ్వతాతల్లో భావోద్వేగం




ప్రభుత్వ ఆస్పత్రిలో పింఛన్

అనంతపురం అర్బన్: నగరంలోని లక్ష్మీనగర్‌కు చెందిన సాలమ్మకు ఫిట్స్ రావడంతో కోమాలో ఉన్నారు. జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. 39వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి చేపల హరి, నాయకులు కరీం, బోయ శ్రీనివాసులు సచివాలయ సిబ్బంది శశికళ, గౌతమితో కలిసి ఆస్పత్రికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులకు రూ.7 వేలు పింఛన్ అందజేశారు. టీడీపీ నాయకులకు నాయకులకు వారు కృతజ్ఞలు తెలిపారు.


అవ్వ ఆనందం..


అనంతపురంలో కేక్ కట్ చేస్తున్న వృద్ధులు, దివ్యాంగులు తదితరులు


పాపంపేటలో..


పామిడిలో...

అమరావతి నిర్మాణానికి విరాళం

అనంతపురం రూరల్: రాష్ట్ర రాజధాని నిర్మాణానికి పలువురు పింఛన్‌దారులు విరాళం ఇచ్చారు. అనంతపురం రూరల్ మండలంలోని పాపంపేటలో 25 మంది ఒక్కొక్కరు రూ.500 చొప్పున పింఛన్ సొమ్ము నుంచి రూ.12,500 విరాళం ఇచ్చారు. మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్‌కు అందజేశారు.

పామిడి: పట్టణంలోని వెంగమనాయుడు కాలనీకి చెందిన సూర్యనారాయణ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌కు తన పింఛన్ సొమ్ము రూ.7 వేలను రాజధాని కోసం విరాళం ఇచ్చారు. ప్రతిపౌరుడూ రాజధాని నిర్మాణంలో భాగస్వామి కావాలని అన్నారు.



ఆలమూరు సమీపంలోని అమ్మడెయిరీ

అమ్మమ్మా!

పేరుకుపోయిన అమ్మ డెయిరీ బకాయిలు




- దాదాపు రూ.రెండు కోట్లు నిలిచిపోయిన వైనం
- డెయిరీ చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న ఏజెంట్లు
- డబ్బులు వస్తాయో.. రావోనని ఆందోళన
- తోపు టోపీపై భగ్గుమంటున్న వైనం

రాప్తాడు: రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి ఏర్పాటు చేసిన అమ్మ డెయిరీ బకాయిలు రూ. రెండు కోట్లకు చేరాయి. జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో పాడి రైతుల నుంచి ఏజెంట్లు పాలు సేకరించి అమ్మ డెయిరీకి సరఫరా చేస్తున్నారు. గత కొన్ని నెలల నుంచి ఏజెంట్లకు ఒక్కొక్కరికి అమ్మ డెయిరీ రూ.లక్షల్లో బాకీ పడుతూ వస్తోంది. ఏజెంట్లు మాత్రం అప్పులు చేసి గ్రామాల్లో రైతులకు బిల్లులు సకాలంలో అందచేశారు. ఇటీవల వెలువడిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైసీపీ ఘోర పరాజయం పొందిన నేపథ్యంలో అమ్మ డెయిరీ అతి త్వరలోనే మూత పడనుందని సమాచారం. డెయిరీ మేనేజర్లు పాలు పంపవద్దని ఇప్పటికే ఏజెంట్లకు చెబుతున్నారు. అయితే పాత బకాయిలు వసూలు చేయడం ఏజెంట్లకు సవాల్‌గా మారింది. ఏజెంట్లు ఎక్కువగా వైసీపీ మద్దతుదారులే ఉండటంతో బకాయిలు వస్తాయో రావో అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒక్కో మహిళ నుంచి రూ.10 వేలు వసూలు

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక మహిళా సహకార డెయిరీ ఏర్పాటు చేస్తామని రాప్తాడు నియోజకవర్గంలో వేల మంది మహిళల నుంచి ఒక్కొక్కరితో రూ. 10 వేలు చొప్పున ప్రకాశ్‌రెడ్డి వసూలు చేయించారు. ఇలా రూ. కోట్లలో వసూలు చేశారు. ఆ మొత్తాన్ని అప్పట్లో ప్రకాశ్‌రెడ్డి సోదరులు రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. మహిళల నుంచి వసూలు చేసిన మొత్తం ఏమైందని అప్పట్లో ప్రతిపక్ష నాయకులు గట్టిగా నిలదీయడంతో మూడేళ్ల తరువాత ఆ డబ్బును వెనక్కు ఇచ్చేశారు.



మేము గెలిచి ఉండుంటే మీరు బిల్లులు అడిగేవారా?

ఏజెంట్లు తమకు రావాల్సిన బకాయిల కోసం తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డికి ఫోన్ చేయగా అందుబాటులోకి రాలేదు. డెయిరీ దగ్గరికి వెళితే మేనేజర్ల నుంచి సరైన సమాధానం రాలేదు. కొన్నాళ్ల డెయిరీ చుట్టూ ఏజెంట్లు తిరిగారు. ఇటీవల దాదాపు 10 మంది ఏజెంట్లు డెయిరీ దగ్గరికి వెళ్లి అక్కడి నుంచి ప్రకాశ్‌రెడ్డి స్వగ్రామం తోపుదుర్తి వెళ్లారు. ఆ సమయంలో ప్రకాశ్‌రెడ్డి వాళ్ల నాన్న తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి ఇంట్లో ఉన్నారు. మా బిల్లులు రూ. లక్షల్లో బాకాయిలు ఉన్నాయి. వెంటనే ఇవ్వండి అని అడిగారు. ఎన్నికల్లో గెలిచి ఉంటే మీరు మమ్మల్ని బిల్లులు అడిగేవారా అని ఏజెంట్లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదిరింపులు.. బెదిరింపులతో ప్రారంభం



వైసీపీ పాలనలో అప్పటి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి అనంతపురం రూరల్ మండలం ఆలమూరు సమీపంలో 2023 జూన్ 14న అప్పటి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మంత్రి ఉష శ్రీచరణ్, జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి అమ్మ డెయిరీని ప్రారంభించారు. 10 వేల మంది డ్వాక్రా మహిళల యాజమాన్యంతో డెయిరీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆ పది వేల మంది మహిళల ఆధ్వర్యంలోనే అమ్మ డెయిరీ నిర్వహించి అందులో వచ్చిన లాభాన్ని ఏడాదికొకసారి వారికే పంచుతామన్నారు. రోజుకు లక్ష లీటర్ల పాలు సేకరించి కాలక్రమేణా రోజుకు 10 లక్షల లీటర్ల పాలు సేకరిస్తామని డెయిరీ ప్రారంభించినప్పుడు బహిరంగ సభలో ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ప్రారంభించిన మొదట్లో రోజుకు రూ. 5 వేల లీటర్లు డెయిరీకి వచ్చేవి. అప్పుడు వైసీపీ అధికారంలో ఉండటంతో గ్రామాల్లో ఆపార్టీ నాయకులు ప్రైవేటు డెయిరీ ఏజెంట్లను కొంత మందిని బెదిరించి పాలు అమ్మ డెయిరీకి పంపాలని హుకుం జారీ చేశారు. దీంతో కొందరు ఏజెంట్లు కొన్ని పాలను అమ్మ డెయిరీకి పంపారు. కొన్నాళ్లకు అమ్మ డెయిరీకి రోజులకు 10 వేల లీటర్ల పాలు వచ్చేవి. డెయిరీ సభ్యులు పాలను ప్యాకెట్లుగా చేసి దుకాణాలకు విక్రయించేవారు. అయితే క్రమంగా డెయిరీ నష్టాల బాట పట్టింది. దీంతో ఏజెంట్లకు సకాలంలో బిల్లులు చెల్లించలేకపోయారు. అయితే గ్రామాల్లో రైతుల ఒత్తిడి తట్టుకోలేక ఏజెంట్లు అప్పులు చేసి రైతులకు పాల బిల్లులు చెల్లించారు.

మా బిల్లులు వసూలైనపుడు.. మీ బిల్లులు ఇస్తాం..

బకాయి బిల్లుల కోసం ఏజెంట్లు తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి వద్దకు వెళ్లారు. డెయిరీ మేనేజర్‌ను పిలిపించి ఎవరెవరికి ఎంత బకాయి ఉన్నాం అని మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. డెయిరీకి రావాల్సిన పాల సేల్స్ డబ్బులు వచ్చాక మీ బిల్లులు ఇస్తాం అని ఏజెంట్లకు తెలిపారు. అమ్మ డెయిరీకి పాల ప్యాకెట్ల సేల్స్ నుంచి రూ. 20 లక్షలు రావాల్సి ఉంది. ఏజెంట్లకు రూ. 2 కోట్లు బకాయిలు ఉన్నాయి. మిగతా మొత్తం ఎక్కడి నుంచి ఇస్తారన్నదే ఇప్పుడు అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. ఈ నేపథ్యంలోనే తమకు రావాల్సిన బకాయిలు వస్తాయో రావో అని ఏజెంట్లు భయాందోళన చెందుతున్నారు. ఈక్రమంలోనే ప్రకాశ్‌రెడ్డి ఇంత మోసం చేస్తాడా అని భగ్గుమంటున్నారు.

- ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఓ ఏజెంట్‌కు రూ.18.50 లక్షలు, మరో ఏజెంట్‌కు రూ.20 లక్షలు, తలుపూరుకు చెందిన ఓ ఏజెంట్‌కు రూ.5.30 లక్షలు, వడ్డుపల్లికి చెందిన ఓ ఏజెంట్‌కు రూ.3.70 లక్షలు బకాయిలు రావాల్సి ఉంది.
- రాప్తాడు మండలం బండమీదపల్లికి చెందిన ఓ ఏజెంట్‌కు రూ. 18 లక్షలు, మరో ఏజెంట్‌కు రూ. 9లక్షలు, యర్రగుంటకు చెందిన ఓ ఏజెంట్‌కు రూ. 5లక్షలు పైగా రావాల్సి ఉంది.
- అనంతపురం రూరల్ మండలం మన్నీలకు చెందిన ఓ ఏజెంట్‌కు రూ. 9 లక్షలు, పూలకుంటకు చెందిన ఓ ఏజెంట్‌కు రూ. 4లక్షలు రావాల్సి ఉంది.
- కనగానపల్లి మండల తగరకుంటకు చెందిన ఓ ఏజెంట్‌కు రూ. 17 లక్షలు రావాలి ఉంది. ఇలా జిల్లా వ్యాప్తంగా ఏజెంట్లకు దాదాపు రూ. 2 కోట్లు రావాల్సి ఉంది. బకాయిల కోసం ఏజెంట్లు డెయిరీ చుట్టూ తిరుగుతున్నారు.

పింఛన్ పంపిణీ 95 శాతం పూర్తి


ఎన్ఐసీలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ ఈశ్వరయ్య, మైన్స్ డీడీ నాగయ్య, డీఎల్‌డీఓ శంకర్, అధికారులు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 1: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ఒక్కరోజులోనే 95శాతం పూర్తి చేశారు. జిల్లాలో ఉన్న 2,89,805మంది పింఛన్ లబ్ధిదారుల్లో 95శాతం మంది తొలి రోజే పింఛన్ అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 11,355 క్లస్టర్లలో 5643మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ఉదయం 6గంటల నుంచే పింఛన్ పంపిణీ ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక ఉద్యోగులు భాగస్వామ్యంతో పింఛన్‌ల పంపిణీ విజయవంతంగా ముగించారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసీలో డీఆర్‌డీఏ పీడీ ఈశ్వరయ్య నేతృత్వంలో మైన్స్ డీడీ నాగయ్య, డీఎల్‌డీఓ శంకర్‌లతో పాటు ఉద్యోగులు నిత్యం ప్రతి గంటకు వచ్చే పంపిణీ నివేదికలను ప్రభుత్వానికి పంపారు. అనంతపురం వెంకట్రావునగర్‌లో కొద్దిసేపు సాంకేతిక సమస్య రావడంతో పింఛన్ల పంపిణీ ఆలస్యమైంది. ఇక మిగిలిన అన్ని ప్రాంతాల్లో సజావుగా నిర్వహించారు. జిల్లా చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా కలెక్టర్ వినోద్‌కుమార్ నేతృత్వంలోని జిల్లా యంత్రాంగం పింఛన్ల పంపిణీ విజయవంతంగా నిర్వహించినట్లు డీఆర్‌డీఏ పీడీ ఈశ్వరయ్య తెలిపారు. 11 కేటగిరీలకు సంబంధించి 2,89,805 మందికి రూ.3వేల నుంచి రూ.4వేలకు, రెండు కేటగిరీల్లో 46,742మందికి రూ.3వేల నుంచి రూ.6వేలకు, మరో రెండు కేటగిరీల్లో 2535మందికి రూ.5వేల నుంచి రూ.15వేలకు, ఐదు కేటగిరీల్లో 859మందికి రూ.5వేల నుంచి రూ.10వేలకు పింఛన్ సొమ్ము పెంచి పంపిణీ చేశారు. లబ్ధిదారులకు పింఛన్ సొమ్ముతో పాటు సీఎం చంద్రబాబునాయుడు సందేశ లేఖను అందజేశామని అధికారులు పేర్కొన్నారు. మిగిలిన లబ్ధిదారులకు మంగళవారం పింఛన్ అందజేస్తామని తెలిపారు.

అటవీశాఖలో అక్రమాలపై ఆరా

- ఉన్నతాధికారులతో ఏపీసీసీఎఫ్ సమావేశం
- రికార్డుల పరిశీలన.. తప్పిదాలపై ఆగ్రహం

అనంతపురం న్యూటౌన్, జూలై 1: జిల్లా అటవీ శాఖలో జరిగిన అక్రమాలపై ఏపీసీసీఎఫ్(అడిషినల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) ఆర్‌కే సుమన్ సోమవారం ఆరా తీశారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కేంద్రానికి వచ్చారు. సీసీఎఫ్ నాగేశ్వరరావుతో కలిసి అనంతపురం ఉమ్మడి జిల్లాతో పాటు, చిత్తూరు జిల్లా డీఎఫ్‌ఓలతో సమావేశమయ్యారు. శాఖ పరమైన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గుమస్తాలకు సంబంధించి రికార్డులు సమగ్రంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు కూడ సరిగా లేకుండా ఏమి చేస్తున్నారని మండిపడ్డారు. దీంతో సీసీఎఫ్ కార్యాలయంలో సిబ్బంది ఏపీసీసీఎఫ్ ఎవరిని ఏమి అడుగుతారోనని బిక్కు బిక్కుమంటూ గడిపారు. శాఖాపరంగా అమలు జరుగుతున్న పథకాల రికార్డులు పూర్తి స్థాయిలో పరిశీలించారు. సాయంత్రం వరకు సీసీఎఫ్ చాంబర్‌లోనే రికార్డుల పరిశీలన చేశారు. పలు సందర్భాల్లో ఏపీసీసీఎఫ్ ప్రశ్నలకు డీఎఫ్‌ఓలు నీళ్లు నమిలినట్లు తెలిసింది. దీంతో తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారి చేసినట్లు సమాచారం. సమావేశంలో డీఎఫ్‌ఓలు వినీత్‌కుమార్, రవీంద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సిబ్బంది సమావేశంలో మాట్లాడుతున్న అడిషినల్ పీసీసీఎఫ్ ఆర్‌కే సుమన్

నేటి పర్యటన ఇలా

జిల్లా పర్యటనకు వచ్చిన ఏపీసీసీఎఫ్ ఆర్‌కే సుమన్ జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు మంగళవారం ఉదయం పంపనూరు వద్ద ఉన్న నగరవనం పార్కును తనిఖీ చేయనున్నట్లు తెలిసింది. దీంతో పాటు అక్కడ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. అక్కడి నుంచి బయల్దేరి కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న నగర వనాలను పరిశీలించనున్నారు. దీంతో పాటు పలు నర్సరీలను పరిశీలించనున్నట్లు తెలిసింది.

డీఎస్సీకి ఉచిత శిక్షణ

బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కుష్బూకొఠారీ

అనంతపురం ప్రెస్‌క్లబ్, జూలై1: డీఎస్సీ(ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్) పరీక్షలకు సంబంధించిన ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కుష్బూ కొఠారీ సోమవారం ఓ ప్రకటనలో కోరారు. టెట్‌లో అర్హత సాధించిన ఉమ్మడి జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొత్తం 200 మందికి శిక్షణ ఇస్తామన్నారు. వీరిని టెట్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ నెల ఏడో తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జూలై 11వ తేదీ నుంచి 60 రోజుల పాటు శిక్షణ ఇస్తామని వెల్లడించారు. శిక్షణ సమయంలో 75 శాతం హాజరు ఉన్న అభ్యర్థులకు స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు టెట్ మార్కుల జాబితా, టీసీ, డిగ్రీ మార్కుల లిస్టు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, బ్యాంకు పాసుబుక్కు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు జతపరిచి బీసీ స్టడీ సర్కిల్లో దరఖాస్తులు అందజేయాలన్నారు. వివరాలకు ఫోన్ : 08554-275575కు సంప్రదించాలన్నారు.


డీఎస్పీ ఆంథోనప్పను సన్మానిస్తున్న ఎస్పీ తదితరులు

13 మంది పోలీసులు రిటైర్డ్

అనంతపురం క్రైం,జూలై 1: జిల్లాలో ఒక డీఎస్పీ, ఆరుగురు ఎస్ఐలతో కలిపి మొత్తం 13మంది పోలీసులు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ గౌతమిశాలి సన్మానం చేశారు. రిటైరైన వారిలో డీఎస్పీ ఆంథోనప్ప, ఎస్ఐలు రఫీక్‌సాహెబ్, బలరామరావు, తిప్పయ్యనాయక్, వెంకట లక్ష్మమ్మ, చంద్రశేఖర్, సులోచన, ఏఎస్ఐలు పద్మావతి, ఎర్రిస్వామి, దేవదాస్, మారెప్ప, ఎండీ దావూద్, హెడ్‌కానిస్టేబుల్ అల్లీపీరా సాహెబ్ ఉన్నారు. ఈ సందర్భంగా రిటైరైన పోలీసుల సేవలను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. ఉద్యోగ విరమణ పొందాక వచ్చే పెన్షన్ తదితర ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీలు విజయభాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, ఏఆర్ డీఎస్పీ మునిరాజ, ఎస్బీ సీఐ ఇందిర, ఆర్ఐలు రెడ్డప్పరెడ్డి, రాముడు, అంజనేయప్రసాద్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం తగదు

ప్రజల ఫిర్యాదుల విషయంలో అలసత్వం చూపకుండా చట్టపరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ గౌతమిశాలి ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్‌సిస్టమ్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక)కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ 114 ఫిర్యాదులు స్వీకరించారు. పిటిషనర్లతో మాట్లాడారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబసమస్యలు, చీటీల పేరుతో జరిగిన మోసాలు, రస్తా వివాదాలు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి.

ఆనందం కనిపింఛెన్..!

పింఛన్ లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన సంతోషం

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరిగింది. ఉదయమే మంత్రులు, ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి బకాయిలు సహా పెంచిన పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. పలు ప్రాంతాల్లో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పింఛన్ అందజేసిన నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మాట నిలబెట్టుకున్నారు



ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను చంద్రబాబు నిలబెట్టుకున్నారు. గతంలో మాదిరిగా రూ.250లు చొప్పున కాకుండా, ఒకేసారి రూ.1000లు పెంచడం గొప్ప విషయం. రూ.4వేలతో పాటు, బకాయిలు కలిపి రూ.7లు ఫించన్ అందుకున్నా.

- వెంకన్న, ఉరవకొండ

రుణపడి ఉంటాం



అనంతపురం అర్బన్, జూలై 1: నా మేనల్లుడు సుధీర్ విభిన్న ప్రతిభావంతుడు. చంద్రబాబునాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు విభిన్న ప్రతిభావంతుడైన నా మేనల్లుడికి రూ.ఆరు వేలు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ ఇచ్చారు. ఇలాంటివారిపై కనికరం చూపి పింఛన్ సొమ్ము పెంచి ఇస్తున్న చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటాం.

- రామలక్ష్మి, విభిన్న ప్రతిభావంతుడు సుధీర్ మేనత్త, వెంకట్రావ్ నగర్, అనంతపురం

ఆర్థిక సమస్యలు తీరుతాయి



ధర్మవరం: పింఛన్ సొమ్ముతోనే నేను, నాభార్య జీవిస్తున్నాం. గతంలో ఇచ్చే పింఛన్ డబ్బులతో కుటుంబపోషణ, మందులు, నిత్యావసర సరుకులకు డబ్బులు చాలక ఇబ్బందులు పడేవాళ్లం. ఇలాంటి సమయం లో సీఎం చంద్రబాబు రూ.నాలుగు వేలు పింఛన్ ఇవ్వడంతో ఆర్థికంగా కొన్ని సమస్యలు తీరుతాయి.

- అబ్దుల్ అజీజ్, వృద్ధుడు, ముదిగుబ్బ మండలం



మంత్రితోపాటు పింఛన్ పంపిణీలో పాల్గొన్న కలెక్టర్, అనంతపురం నగరపాలక కమిషనర్

మాది చేతల ప్రభుత్వం: మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ,జూలై1: మాది మాటల ప్రభుత్వం కాదు. చేతల ప్రభుత్వమని ఆర్థిక శాఖ మంత్రి మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. పట్టణంలోని పాతపేటలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రితో పాటు కలెక్టర్ వినోద్ కుమార్, అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ మేఘా స్వరూప్ పాల్గొన్నారు. అంతకుముందు మంత్రి స్వగ్రామం కౌకుంట్లలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.



ధర్మవరంలో పింఛన్ అందజేస్తున్న మంత్రి సత్యకుమార్, పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి

వివక్ష చూపం: మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం: వివక్షకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సామాజిక భద్రతా పింఛన్లు అందజేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్‌రెడ్డితో కలిసి సోమవారం ఆయన నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఇచ్చిన మాట మేరకు పింఛన్ సొమ్మును పెంచడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి సవిత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

మాట నిలబెట్టుకున్నాం: సవిత, మంత్రి

హిందూపురం(సోమందేపల్లి): ఎన్నికల హామీ మేరకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెలబెట్టుకున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్నేహలతనగర్‌లో సోమవారం ఆమె ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆమె మాట్లాడుతూ జగన్ అధికారంలో ఉన్నప్పుడు రూ.3వేలు పెన్షన్ ఇస్తామని చెప్పి ఐదేళ్లపాటు కొద్దికొద్దిగా పెంచుకుంటూ పోయి జనాన్ని మోసం చేశారన్నారు.



కొత్తచెరువు బీసీకాలనీలో పింఛన్ డబ్బు అందిస్తున్న ఎమ్మెల్యే సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె, అధికారులు

పింఛన్‌దారులకు ముందుగానే ఏకాదశి

- ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

కొత్తచెరువు: పింఛన్ల సొమ్ము పెంచి బకాయిలతో కలిపి రూ. ఏడు వేలు ఇవ్వడంతో పింఛన్‌దారులకు ముందుగానే తొలి ఏకాదశి వచ్చినట్లుందని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బీసీకాలనీలో సోమవారం వీరు పింఛన్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ దేశంలో సామాజిక భద్రత పింఛన్ అమలు చేసిన ఘనత టీడీపీకి, దివంగత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. సీఎం చంద్రబాబు కూడా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పేదల సంక్షేమానికి పాటుపడుతున్నాడని కొనియాడారు.



వృద్ధుడికి పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

చంద్రబాబు.. దేవుడితో సమానం: ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం: పింఛన్ల పెంపుతో లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడును దేవుడితో సమానంగా చూస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పెంపునకు శ్రీకారం చుట్టడం సంతోషదాయకమన్నారు. పెంచిన పింఛన్ల పంపిణీతో పల్లెల్లో పండగ వాతావరణం ఏర్పడిందన్నారు.



రాప్తాడులో పింఛన్లు పంపిణీ చేస్తున్న పరిటాల సునీత

అర్హులందరికీ పింఛన్లు: ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు: అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు పంపిణీ చేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. మండలకేంద్రంలో సోమవారం ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఈ నెల రూ. 7 వేలు పింఛన్ అందించి మాట నిలుపుకున్నారన్నారు. పింఛన్ సొమ్ము పెంచడంతో లబ్ధిదారుల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అర్హులైనా తమకు పింఛన్ రాలేదని ఎంతో మంది తమ వద్ద ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. వారందరికీ కూడా పార్టీలకతీతంగా పింఛన్లు పునరుద్ధరిస్తామన్నారు.

బాధ్యత పెరిగింది

వసుంధరాదేవి, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి



దేమకేతేపల్లిలో వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న నందమూరి వసుంధరాదేవి

చిలమత్తూరు: తమ కుటుంబానికి హ్యాట్రిక్ విజయం అందించిన హిందూపురం నియోజకవర్గం పట్ల బాధ్యత మరింత పెరిగిందని ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధరాదేవి పేర్కొన్నారు. మండలంలోని దేమకేతేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సోమవారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలోకి రావడంతో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తోందని ఇప్పటికే ప్రజలకు అర్థమైందన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు.

దిక్కులేనివారికి దేవుడయ్యాడు



ట్రాక్టర్ ప్రమాదంలో నా వెన్నెముక విరిగిపోయింది. మంచాన పడ్డా. నా భార్య కూలి పనికిపోతేనే మా కుటుంబం గడిచేది. ఎప్పుడైనా కూలిపనికి పోకపోతే నాకు, నా కుమారుడికి పస్తులే. ఆరోగ్యం బాగోలేనప్పుడు వైద్యం చేయించుకోవడానికి కూడా లెక్కలేక ఇబ్బంది పడేవాళ్లం. మంచం దిగలేను ... నడవలేను. ఇలాంటి కష్ట సమయంలో చంద్రన్న పింఛన్‌ను రూ.ఐదు వేల నుంచి రూ.15 వేలకు పెంచి మాలాంటి దిక్కులేని వాళ్లకు దేవుడయ్యాడు.

చాకలి నాగరాజు, ఎనుమలపల్లి, శ్రీసత్యసాయి జిల్లా



గాండ్లపెంటలోని ఎస్సీ కాలనీలో పింఛన్ పంపిణీ చేస్తున్న కందికుంట

తలెత్తుకుని జీవించాలనే..: ఎమ్మెల్యే కందికుంట

కదిరి: వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు సమాజంలో తలెత్తుకుని జీవించాలనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం ఉదయం 6గంటల నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ఆలయం వెలుపల పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పింఛన్ సొమ్ము పెంచి పంపిణీ చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుచేయలేరని ప్రచారం చేసిన వారికి ఇది ఒక గుణపాఠమన్నారు.



మడకశిర మండలం మరువపల్లి వద్ద పత్తిపొలంలో పనిచేస్తున్న కూలీకి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

చంద్రబాబుదే ఘనత: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

మడకశిరటౌన్: మొదటి నెలలోనే ఎన్నికల హామీని అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. పట్టణంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామితో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా పేదల సంక్షేమానికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్‌ను బకాయిలతో కలిపి అందజేసినట్లు వెల్లడించారు.



గుంతకల్లులో లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే జయరాం

చంద్రబాబుకు అండగా నిలవండి: ఎమ్మెల్యే జయరాం

గుంతకల్లు: సంక్షేమానికి మారుపేరైన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలంతా అండగా నిలవాలని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పిలుపునిచ్చారు. మండలంలోని కసాపురం గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావం మొదలుకుని ఇప్పటి వరకూ రాష్ట్రంలో చిరస్థాయిగా నిలిచిపోయే ఎన్నో సంక్షేమ పథకాలను టీడీపీ ప్రవేశపెట్టిందన్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నింటినీ తప్పక నెరవేరుస్తారన్నారు.

డబుల్ హ్యాపీ: అజిత్, యాడికి



చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో చెప్పినట్లు ఈరోజు రూ.15వేలు పింఛన్ అందజేశారు. పింఛన్ సొమ్ము పెరగడంతో డబుల్ హ్యాపీగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, టీడీపీ ప్రభుత్వానికి మేమంతా రుణపడి ఉంటాం.



పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి

పేదింటి పండుగ: బండారు శ్రావణిశ్రీ, ఎమ్మెల్యే

నార్పల: పేదింటి పండుగ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అభివర్ణించారు. మండలంలోని బీ పప్పూరు గ్రామంలో సోమవారం ఆమె టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడుతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ మొత్తాన్ని అందజేశారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.



దివ్యాంగుడికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

చంద్రబాబు అంటేనే నమ్మకం: ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్: సీఎం చంద్రబాబు మాట ఇస్తే తప్పేది ఉండదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని పాతూరులో సోమవారం ఉదయం టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జనసేన నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్‌ను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ పింఛన్ల పంపిణీతో రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణం ఏర్పడిందన్నారు.



పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీ బీకే పార్థసారథి

చరిత్రలో నిలిచిపోతుంది: ఎంపీ పార్థసారథి

హిందూపురం: ఇంత పెద్దమొత్తంలో పింఛన్లు ఇవ్వడం దేశ చరిత్రలో నిలిచిపోయే ఘనత అని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి అన్నారు. రొద్దం మండలం మరువపల్లిలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారు వారి కుటుంబాలకు భారం కాకూడదనే సీఎం చంద్రబాబు పింఛన్ మొత్తాన్ని పెంచి ఇచ్చారన్నారు.



పింఛన్ల పండుగ నేపథ్యంలో ఢిల్లీలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

పేదింటి పెద్దకొడుకు చంద్రబాబు



గార్లదిన్నె: ఎన్నికల సమయంలో ఏప్రిల్ నెల నుంచే రూ. నాలుగు వేలు పెన్షన్ ఇస్తానన్న మాట ప్రకారం ఈరోజు రూ. ఏడువేలను అందించి చంద్రబాబు మాట నిలబెట్టుకున్నాడు. పింఛన్ తీసుకునే మాలాంటి పేదిళ్లకు పెద్దకొడకయ్యాడు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి రుణం ఎప్పటికీ తీర్చుకోలేం.

- అనసూయమ్మ, గార్లదిన్నె

వైద్యం చేయించుకుంటా..



కళ్యాణదుర్గం: చంద్రబాబునాయుడు ఈ నెల ఒకేసారి రూ. ఏడు వేలు పింఛన్ ఇచ్చాడు. దీంతో వైద్యం చేయించుకుంటా. ఈ డబ్బు వైద్యఖర్చులతో పాటు మందులకు కూడా సరిపోతుంది. పింఛన్లను పెంచి మాలాంటి వృద్ధులను ఆదుకున్న చంద్రబాబుకు రుణపడి వుంటాం. ఉద్యోగస్థులతో సమానంగా ఇంత మొత్తం రావడం సంతోషంగా వుంది.

- వెట్టిలింగమ్మ, చెన్నంపల్లి, కంబదూరు మండలం

ఇక.. కుటుంబానికి భారంకాను



హిందూపురం: నాకు 66ఏళ్ల వయసు, 25ఏళ్ల కిందటే పక్షవాతం వచ్చి మంచానపడ్డా. అప్పటి నుంచి నా కుటుంబానికి భారంగా మారా. ఈక్రమంలోనే చదివించే స్థోమత లేకపోవడంతో నా ఒక్కగానొక్క కుమారుడు చదువు మానేసి టైల్స్ పనికి వెళ్తున్నాడు. నా భార్య కూలి పనిచేసి ఇద్దరు కుమార్తెలకు పెళ్లిళ్లు చేసింది. ప్రతినెలా నా మందులకు రూ.7వేల నుంచి రూ.8వేల దాకా ఖర్చయ్యేది. ప్రభుత్వం నాకు రూ.5వేలు మాత్రమే ఇచ్చేది. దీనివల్ల ప్రతినెలా రూ.3వేల దాకా నా కుమారుడు, భార్య పని చేసి ఇచ్చేవారు. మహానుభావుడు చంద్రబాబు పుణ్యమా అంటూ రూ.15వేలు ఇచ్చాడు. దీంతో ఇక నుంచి రూ.7వేలు మిగులుతుంది. నా కుటుంబానికి నేను భారం కాను.

- నరసింహమూర్తి, పూలకుంట, హిందూపురం

మా జీవితంలో వెలుగులు చంద్రబాబు చలవే..



రాప్తాడు: నాకు చిన్నప్పుడే పోలియో సోకడంతో నడవడానికి చేత కాదు. ప్రభుత్వం నుంచి వచ్చే పింఛన్‌పైనే ఆధారపడి జీవిస్తున్నా. నాకు భార్య, కుమారుడు ఉన్నాడు. భార్య కూలి పనికి వెలుతుంది. కుమారుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాడు. గత ప్రభుత్వంలో రూ. 5 వేలు పింఛన్ వచ్చేది. నేను నడవడానికి వీలు లేకపోవడం వలన ఏ పని చేయలేను. ఆ డబ్బుతో కుటుంబ పోషణ కష్టంగా ఉండేది. ఈ రోజు సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి రూ. 15 వేలు పింఛన్ అందచేశారు. ఇక నుంచి ప్రతి నెలా నాకు రూ. 15 వేలు పింఛన్ వస్తుంది. ఇప్పుడు నా కుటుంబ పోషణకు ఎటువంటి ఇబ్బంది లేదు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు చంద్రబాబునాయుడు. ఆయన రుణం తీర్చుకోలేనిది.

- జానకిరామయ్య, దివ్యాంగుడు, రాప్తాడు

వాడవాడలా పింఛన్ల పండుగ

అనంతపురం అర్బన్: అనంతపురం అర్బన్ పరిధిలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా వాడవాడలా పింఛన్ల పంపిణీ పండుగను అట్టహాసంగా నిర్వహించారు. ప్రతి డివిజన్‌లో స్థానిక టీడీపీ నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి తమ పరిధిలోని పింఛన్‌దారులకు పెంచిన పింఛన్లను పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో ఎన్నికలహామి నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మరికొన్ని ప్రాంతాల్లో కేక్‌లు కట్ చేసి, స్వీట్లు తినిపించుకొని ఆనందాన్ని పంచుకున్నారు.


వృద్ధురాలికి స్వీట్లు తినిపిస్తున్న మాజీ మేయర్ స్వరూప


42వ డివిజన్‌లో పింఛన్ అందజేస్తున్న మాజీ కార్పొరేటర్ విజయశ్రీరెడ్డి


20వ డివిజన్‌లో పింఛన్ ఇస్తున్న పీఎం లక్ష్మీప్రసాద్


27వ డివిజన్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్లు సరిపూటి రమణ, బల్లా పల్లవి


ఓబుళదేవరనగర్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న స్వామిదాస్


వృద్ధురాలికి కేక్ తినిపిస్తున్న మాజీ కార్పొరేటర్ రాజారావు

పేదల బతుకుల్లో వెలుగులు నింపడమే సంక్షేమం

బుక్కరాయసముద్రం, జూలై 1: పేద ప్రజల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పసులూరు గ్రామ పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే వ్యక్తి అన్నారు. టీడీపీ నాయకులు రామక్రిష్ణ రెడ్డి, గంపన్న పాల్గొన్నారు.


పసులూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి


బీకేఎస్ మండలం కొర్రపాడులో పింఛన్‌ను పంపిణీ చేస్తున్న టీడీపీ అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు


శింగనమల మండలం గుమ్మేపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు డేగల కృష్ణమూర్తి, సర్పంచ్ లలితమ్మ


అనంతపురం నగరంలోని 4వ డివిజన్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న యూనిట్ ఇన్‌చార్జి కల్పనరాణి, బాబా తదితరులు



అనంతపురం సెంట్రల్: కూటమి ఇచ్చిన హామీమేరకు పెంచిన పింఛన్ల సొమ్మును లబ్ధిదారులకు అందజేయడం హర్షణీయమని ఎమ్మార్పీఎస్ నాయకులు కొనియాడారు. సోమవారం కలెక్టరేట్ ముఖద్వారం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మధు, శేఖర్, పులప్ప, శివ, స్వతంత్రకుమారి, నాగమ్మ, పద్మావతి, జయరాం, రమణ పాల్గొన్నారు.

టీడీపీది సంక్షేమ ప్రభుత్వం: ఎమ్మెల్యే సునీత

అనంతపురంరూరల్, జూలై 1: వైసీపీ కోతల ప్రభుత్వమని, తెలుగుదేశం సంక్షేమ ప్రభుత్వమని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం మండలంలోని రాచానపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సామాజిక పింఛన్ పంపిణీ అట్టహాసంగా చేపట్టారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. పింఛన్ దారులతో కలిసి కేక్‌కట్ చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ అందజేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, ఎంపీడీఓ పుల్లయ్య, తహసీల్దార్ వెంకటనాయుడు, పంచాయతీ కార్యదర్శి రఫీ, మండల కన్వీనర్ జింకాసూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, పాముురాయి రఘు, వెంకటేష్, జనసేన పవన్‌కుమార్, కృష్ణారెడ్డి, క్లస్టర్ రాగే మురళీ, చల్లాజయకృష్ణ, మంజునాథ్, సర్దానప్ప, బిల్లా నాగరాజు పాల్గొన్నారు.

రామగిరి: మండలంలో గ్రామగ్రామాన పింఛన్ల పంపిణీ పండుగవాతావరణంలా కొనసాగింది. పింఛన్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాలసునీత రామగిరితోపాటు తనస్వగ్రామమైన వెంకటాపురంలో పాల్గొన్నారు. శ్రీహరిపురం, కుంటిమద్దిగ్రామాలలో బీసీసెల్ జిల్లాఅధ్యక్షుడు కుంటిమద్దిరంగయ్య పింఛన్‌దారులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

రాప్తాడు: అర్హులైన వారందరికీ పింఛన్లు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం రాప్తాడులో ఇంటింటికీ వెళ్లి ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ గీతావాణి, తహసీల్దార్ సీతారామన్, కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సర్పంచ్ తిరుపాలు, నారాయణస్వామి, గంగలకుంట రమణ, ఇంద్ర, జయరాముడు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: పింఛన్ల పంపిణీతో ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొందని ఎమ్మెల్యే పరిటాలసునీత అన్నారు. సోమవారం చెన్నేకొత్తపల్లిలోని బీసీకాలనీలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎంపీడీఓ మోహన్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దండు ఓబుళేశు, అంకేఅమరేంద్ర, రామసుబ్బమ్మ, ముత్యాలప్ప, మాడెం సూర్యనారాయణరెడ్డి, చెన్నకేశవులగౌడ్, వడ్డేదుర్గ, కోళ్లసూరి పాల్గొన్నారు.


రాచానపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ధర్మవరంరూరల్(కనగానపల్లి): పేదల సంక్షేమం కోసం ఇచ్చిన మాటప్రకారం రూ.7వేలు పింఛన్ అందించి మంచి మనసున్న మారాజుగా చంద్రన్న నిలిచారని ఎమ్మెల్యే పరిటాలసునీత అన్నారు. సోమవారం కనగానపల్లి మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ వెంగన్న, పంచాయతీ కార్యదర్శి వెంకటరాముడు, నెట్టెంవెంకటేష్, సుధాకర్‌చౌదరి, బట్టాసురేష్ చౌదరి, బిల్లేదాము పాల్గొన్నారు.

ఆత్మకూరు: చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ల పంపిణీతో వృద్ధుల కళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మండల కేంద్రంలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసీ కాలనీ, భగత్‌సింగ్‌కాలనీ, కొత్త ఎస్సీ కాలనీల్లో ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. చంద్రబాబు చిత్రపటానకి క్షీరాభిషేకం చేశారు. మండల కన్వీనర్ శ్రీనివాసులు, నారాయణస్వామి, పరుశురామ్, మనోరంజన్, వేణుగోపాల్, సూరి పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు: ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

శింగనమల జూలై 1: విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆదినారాయణ, డేగలకృష్ణమూర్తి మారుతినాయుడు చిదానందనాయుడు వెంకటేశ్, సత్తి వెంకటనారాయణ, అబ్దుల్ జిలానీ, నాగముని, ఆది పాల్గొన్నారు.

నార్పల: మండలంలోని బీ పప్పూరు గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. మేజర్ పంచాయతీతో పాటు బొందలవాడ, గూగూడు, కేశపల్లి, వెంకటాంపల్లి, బండ్లపల్లి, తదితర గ్రామాల్లో వాడవాడల పింఛన్లు పండుగ నిర్వహించారు. టీడీపీ నాయకులు ఆలం వెంకటనరసానాయుడు, మాజీ ఎంపీపీ ఆకుల అరుణ, ఆకుల ఆంజనేయులు, బాబు, పిట్టురంగారెడ్డి, ప్రతాప్‌చౌదరి, ఎర్రనాగప్ప, చంద్రబాబు, తిప్పన్న, పాల్గొన్నారు.

గార్లదిన్నె: ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి పింఛనుదారులకు అందించిన సీఎం చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతాడని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. సోమవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పింఛన్ పంపిణీ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు విశాలాక్షి, గుర్రం ఆదినారాయణ, గేటుక్రిష్ణారెడ్డి, ఆవులక్రిష్ణయ్య గుత్తాబాలకృష్ణ, సుంకన్న, వడ్డేవన్నూర్, రామచంద్ర, శేఖర్, గుత్తాహరి, రామకృష్ణ, కొడిదల శీనా పాల్గొన్నారు.


శింగనమలలో వృద్ధులతో కేక్ కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే

బుక్కరాయసముద్రం: ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచామని... అదే వైసీపీ పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేసిందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిద్దరాంపురం గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆమెతో పాటు జిల్లా టీడీపీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ పాల్గొని మాట్లాడారు. టీడీపీ ఉపాధ్యక్షుడు పసుపుల హనుమంతురెడ్డి, కన్వీనర్ అశోక్, ఎంపీపీ సునీత, పసుపుల శ్రీరామిరెడ్డి, రవీంద్ర, ఓబుళపతి పాల్గొన్నారు.

పండుగలా పింఛన్ల పంపిణీ

అనంతపురంరూరల్: మండలంలో పింఛన్ పంపిణీ పండుగల సాగింది. ఎ.నారాయణపురం, అనంతపురంరూరల్, రుద్రంపేట పంచాయితీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్థానిక నాయకులతో కలసి ఇంటింటా పింఛన్ పంపిణీ చేశారు. రాజీవ్‌కాలనీ పంచాయితీ మరాఠీకాలనీలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పింఛన్ అందించారు. కురుగుంట, ఆకుతోటపల్లి, నందమూరినగర్, పిల్లిగుండ్ల కాలనీ, తాటిచెర్ల, పాముురాయి, మన్నిలా, కొడిమి, నరసనాయునికుంట, ఉప్పరపల్లి, చియ్యేడు, చిన్నంపల్లి గ్రామాల్లో కార్యక్రమం సాగింది. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్, ఎమ్మెల్యే పరిటాల సునీత చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.


మరాఠీ కాలనీలో పింఛన్ పంపిణీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, సాకే గంపన్న


కురుగుంటలో పాల్గొన్న టీడీపీ నాయకులు


ఆకుతోటపల్లిలో...


నందమూరి నగర్‌లో...


చిన్నంపల్లిలో...


పాముురాయిలో...

చంద్రబాబు మా కుటుంబానికి దేవుడే..

పదేళ్ల కిందట నాకు పక్షవాతం రావడంతో రెండు కాళ్లు, చేతులు పడిపోయాయి. అప్పటి నుంచి మంచానికే పరిమితమయ్యాను. నాకు భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. చేపలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడిని. పక్షవాతంతో మా కుటుంబ జీవనం దుర్భరంగా మారింది. నా భార్య, బిడ్డలు చేపలు అమ్మి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇదివరకూ రూ.5 వేలు పింఛన్ వచ్చేది. ఆ సొమ్ము నా వైద్యానికి సరిపోయేది కాదు. నా వైద్యం కోసం నెలకు రూ.17 వేలు దాకా ఖర్చవుతోంది. నా భార్య పిల్లలే ఆ బాధలు పడుతున్నారు. నా వైద్యం కోసం వాళ్లు అప్పులు చేస్తుంటే బాధ కలుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు ప్రభుత్వం రూ.5 వేలు ఉన్న పింఛన్ సొమ్మును రూ.15 వేలకు పెంచి ఇవ్వడంతో ప్రాణం లేచొస్తోంది. నా భార్యాపిల్లలకు నా వైద్యఖర్చుల భారం ఇక నుంచి తగ్గుతుంది. మా కుటుంబానికి చంద్రబాబునాయుడు దేవుడు. జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటాం.

- బెస్త బండెప్ప, పక్షవాత బాధితుడు, శింగనమల


బెస్త బండెప్పకు పింఛన్ ఇస్తున్న సచివాలయ ఉద్యోగులు, టీడీపీ నాయకులు

'నీట్' లీక్‌పై కేంద్ర ప్రభుత్వం దిగిరావాలి

అనంతపురం విద్య, జూలై 1: నీట్ పరీక్షల లీకేజీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ...కేంద్ర ప్రభుత్వం దిగిరావాలని, విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భాషణం, ప్రధానకార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం రైల్వేస్టేషన్ నుంచి క్లాక్‌టవర్ వరకూ ర్యాలీ చేసి, అనంతరం నిరసన తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమేష్ నాయక్, ప్రధానకార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ రాంబాబు, వినోద్ పాల్గొన్నారు.

ఆస్పత్రిలో నర్సుల ఆందోళన

అనంతపురం టౌన్, జూలై 1: జిల్లా సర్వజన ఆస్పత్రిలో సోమవారం కొందరు నర్సులు ఆందోళన చేపట్టారు. డ్యూటీల కేటాయింపులో వైద్యాధికారులు వివక్ష చూపుతూ కొందరికి మాత్రమే రాత్రి డ్యూటీలు వేస్తున్నారని వారు మండిపడ్డారు. న్యాయం చేయాలని ఆర్ఎంఓ ఆఫీసు ఎదుట బైఠాయించారు. చివరకు ఆర్ఎంఓలు పద్మజా, హేమలత స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపి డ్యూటీలు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సీపీఐ నాయకుల ధర్నా

నార్పల, జూలై 1: మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద సీపీఐ నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ నార్పల మండలం శోధనపల్లి గ్రామంలో పూర్వం నుంచి వ్యవసాయపొలాలకు వెళ్లేటువంటి దారిని ఒక వ్యక్తి మూసి వేయడం జరిగింది. ఈ విషయంపైన గత ఆరునెలలుగా తహసీల్దారు కార్యాలయం చుట్టూ శోధనపల్లి గ్రామ రైతులు తిరుగుతూ రెవెన్యూ అధికారులు స్పందించడంలేదన్నారు. రెవెన్యూ అధికారులు స్పందించి ఈనెల 4న పోలీస్ సహకారంతో అడ్డంగా ఉన్నటువంటి వాటిని తొలగిస్తామని డిప్యూటీ తహసీల్దారు హామీ ఇచ్చారన్నారు.

ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

అనంతపురం టౌన్, జూలై 1: ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. 344 ఫిర్యాదులను జేసీ స్వీకరించారు. తన పొలంలో మట్టిని తరించిన అమిగోస్ మినరల్స్ సంస్థ బిల్లులు చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆత్మకూరు గ్రామానికి చెందిన రవీంద్రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. అమిగోస్ సంస్థ ప్రసాద్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్, జితేంద్ర, పద్మనాభరెడ్డి టిప్పర్లతో తరలించారని తెలిపారు.

ఐఎంఎల్ డిపో ఇన్‌చార్జి మేనేజర్‌గా శివశంకర్‌రెడ్డి

అనంతపురం అర్బన్, జూలై 1: అనంతపురం ఐఎంఎల్ డిపో ఇన్‌చార్జి మేనేజర్‌గా శివశంకర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న రాంబాబు గతనెలాఖరులో పదవీ విరమణ పొందారు. అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న శివశంకర్‌రెడ్డికి ఇన్‌చార్జి డిపో మేనేజర్‌గా బాధ్యతలు అప్పగించారు.

బాధ్యతగా పనిచేద్దాం: ఎస్ఈ ప్రసాద్

అనంతపురం సిటీ, జూలై 1: ఉద్యోగులందరూ తమ విధుల్లో బాధ్యతగా పనిచేద్దామని ఆ శాఖ నూతన ఎస్ఈ కేవీకేవీ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆశాఖ ప్రధాన కార్యాలయంలో సోమవారం అధికారులు, సిబ్బందితో ఆయన సమీక్షించి మాట్లాడారు. ఏ ఒక్కరూ విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదని దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతిఒక్కరూ పనిచేయాలని సూచించారు. నూతన ఎస్ఈని అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

క్రికెట్ పోటీల్లో అనంత శుభారంభం

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 1: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సౌత్‌జోన్ అండర్-19 మహిళల క్రికెట్ పోటీల్లో విజయంతో అనంతపురం జట్టు శుభారంభం పలికింది. స్థానిక అనంత క్రీడా గ్రామం ఆర్డీటీ స్టేడియంలో సోమవారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సౌత్‌జోన్ అండర్-19 మహిళల క్రికెట్ పోటీలు నిర్వహించారు. అనంతపురం, రెస్టాఫ్ సౌత్‌జోన్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో.. రెస్టాఫ్ సౌత్‌జోన్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్లకు 174పరుగులు చేసింది. అనంతరం బరిలోకి దిగిన జిల్లా జట్టు 43.3ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 175పరుగులు సాధించింది. నేహా 79పరుగులు, అర్షియా 45 పరుగులతో జట్టును 7వికెట్ల తేడాతో గెలిపించారు. రెస్టాఫ్ సెంట్రల్‌జోన్, కృష్ణ జట్ల మధ్య తలపడగా... రెస్టాఫ్ సెంట్రల్‌జోన్ జట్టు 47.4ఓవర్లలో 185పరుగులకు ఆలౌట్ అయ్యింది. అనంతరం బరిలోకి దిగిన కృష్ణా... 18ఓవర్లలో 2వికెట్లు నష్టానికి 187పరుగులతో విజయం సాధించింది. ఇందులో రంగలక్ష్మి కేవలం 57బంతుల్లో 144పరుగులు సాధించింది. మరో మ్యాచ్‌లో...విశాఖపట్నం, రెస్టాఫ్ నార్త్‌జోన్ జట్టు తలపడగా...రెస్టాఫ్ నార్త్‌జోన్ 24.4ఓవర్లలో 84పరుగులకు ఆలౌటైంది. అనంతరం బరిలోకిదిగిన 19ఓవర్లలో 3వికెట్లకు 85పరుగులు సాధించి గెలుపొందింది. కార్యక్రమంలో జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి మధు ఆచారి పాల్గొన్నారు.

చంద్రబాబు మాట ఇస్తే తప్పడు

● ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్

అనంతపురం అర్బన్, జూలై 1: చంద్రబాబు అంటనే నమ్మకానికి మారుపేరని, ఆయన మాట ఇస్తే తప్పేది ఉండదని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ అన్నారు. సోమవారం ఉదయం 6 గంటలకు స్థానిక పాతూరులోని బ్రహ్మంగారి ఆలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిక్షేకం చేశారు. అక్కడి నుంచే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పింఛన్ సొమ్మును అందజేశారు. పాతూరులోపాటు సున్నపుగేరు, మున్నానగర్, గుల్జార్‌పేట, రహ్మత్‌నగర్, సాయినగర్, నాయక్ నగర్, అనవిందనగర్, ఆజాద్ నగర్, రంగస్వామి నగర్, ఇందిరా నగర్, ఎర్రనేల కొట్టాల తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్వయంగా హాజరై ఆయా పరిధిల్లోని లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. మాజీ మేయర్ స్వరూప, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్‌మొద్దీన్, అనంత అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీధర్, తలారి ఆదినారాయణ, బాంబే డయింగ్ నాగన్న, బుగ్గయ్య చౌదరి, గాజుల ఆదెన్న, జయరాం నాయుడు, కూచి హరి, రాయల్ మురళీ, సాలార్ బాషా, రహ్మత్‌బీ, కుంచెపు వెంకటేష్, దళవాయి వెంకటనారాయణ, సిమెంట్ పోలన్న, నెట్టెం బాలకృష్ణ, పోతుల లక్ష్మీనరసింహులు, సైపుద్దీన్, గుర్రం నాగభూషణం, ఉమర్‌ముక్తార్, రమేష్, లక్ష్మీనరసింహ, కడియాల కొండన్న, చెరుకూరి శివ, వెంకటరామయ్య, సంగా తేజస్విని, కంతాదేవి పాల్గొన్నారు.


చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే, పింఛన్‌దారులు

జిల్లా అండర్-16 క్రికెట్ జట్టు ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 1: జిల్లా క్రికెట్ అండర్-16 బాలుర జట్టును ఎంపిక చేసినట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి మధు ఆచారి సోమవారం ప్రకటించారు. ఎంపికైన జట్టులో. సాత్విక్ వెంకట కృష్ణ, తమీమ్, తన్మయ్ కార్తీక్, సంజయ్‌కుమార్, భరత్, సాయిఫణిరామ్ తేజ్, నందకిశోర్, భానుప్రసాద్, వేదసాయి కుమార్, జయిాద్, నవదీప్, వరుణ్‌సాయి నాయుడు, తరుణ్‌కుమార్, సాత్విక్‌చౌదరి, కౌషిక్‌లు ఎంపిక కాగా స్టాండ్‌బైలుగా కృష్ణసాయి, అభినవ్ సాత్విక్‌రెడ్డి, నందకిశోక్, నీహార్, గురుచరణ్, జనార్ధన్, వెంకటసాయి ఉన్నారు.

పారా అథ్లెటిక్ పోటీల్లో పతకాలు: విశాఖపట్నంలో గత రెండు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పారా క్రీడా పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పతకాలు సాధించారు. జిల్లాకు 9బంగారు, 11కాంస్య, 10 రజత పతకాలు సాధించినట్లు జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాసులు తెలిపారు. విజేతలను విభిన్నప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ అబ్దుల్‌రసూల్, సమగ్రశిక్షణ అసిస్టెంట్ కోఆర్డినేటర్ షామా, ఆర్డీటీ డైరెక్టర్ దశరథ్‌లు అభినందించారు.

పరిటాల ట్రస్ట్ ఆధ్వర్యంలో తాగునీరు

రాప్తాడు, జూలై 1: పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజలకు సురక్షిత నీరు అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం రాప్తాడులో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మహిళకు నీటి బిందె అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కార్యదర్శితో టీడీపీ నాయకుల వాగ్వాదం

అనంతపురంరూరల్, జూలై 1 :మండలంలోని కక్కలపల్లి కాలనీ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ అధికారి వైసీపీ నాయకుడిలా వ్యవహరిస్తున్నారని ఆయా వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. సోమవారం సామాజిక పింఛన్ల పంపిణీ చేయాల్సిన అధికారి ఇద్దరి ముగ్గురికి పంపిణీ చేశాడు. అది కూడా పంచాయతీ కార్యాలయం వద్దనే పంపిణీ చేశాడు. తరువాత కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు అక్కడికి చేరుకుని కార్యదర్శితో వాగ్వాదానికి దిగారు. పింఛన్లు పంపిణీ చేయకుండా గ్రామ సభ ఎలా నిర్వహిస్తావంటూ మండిపడ్డారు. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా గ్రామసభ నిర్వహిస్తావా అంటూ మండిపడ్డారు. ఉన్నతాధికారులు సైతం అన్ని కార్యక్రమాలు వదులుకుని పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. ఆ అధికారి మాత్రం ఇవేవీ పట్టడం లేదన్నారు. ఆ అధికారి కూడా 35పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. వాటిని పంపిణీ చేయకుండా గ్రామసభ నిర్వహించడం ఎంత వరకు కరెక్టో చెప్పాలన్నారు. ఇంతలోనే పోలీసులు అక్కడికి చేరుకుని టీడీపీ నాయకులకు సర్ధిచెప్పారు. కార్యదర్శితో తిరిగి పింఛన్ల పంపిణీ చేయించారు.

నిబద్ధతకు నిదర్శనం.. బలరామరావు, శ్రీధర్‌బాబు

అనంతపురం కల్చరల్, జూలై 1: వృత్తిలో నిబద్ధతకు నిదర్శనం బలరామరావు, శ్రీధర్ బాబు అని పీటీసీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ నాయకులు అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ మంచినీళ్ల బలరామరావు, పోస్ట్‌మాస్టర్ శ్రీధర్‌బాబును సోమవారం సాయంత్రం పీటీసీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీటీసీలో ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్‌బాబు మాట్లాడుతూ... బలరామరావు, శ్రీధర్‌బాబులు సామాజిక స్పృహ కలిగినవారని కొనియాడారు. ఎస్ఎస్‌పి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఏపీపీ నాగలింగం, ఆర్ఐఓ రమణ, ఏపీజీబీ మేనేజర్ అశ్వర్థ, టౌన్‌బ్యాంక్ మాజీ మేనేజర్ లోకనాథ్, రంగస్వామి, సత్యరామ్, రామ్మోహన్, వైవీ రమణ, ధనుంజయబాబు, సాయినాథ్, రామలింగప్ప, రవీంద్ర పాల్గొన్నారు.


బలరామరావు, శ్రీధర్‌బాబును సత్కరిస్తున్న దృశ్యం

పండుగలా పింఛన్ల పంపిణీ

● కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పయ్యావుల, ఎమ్మెల్యేలు

ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్: గుంతకల్లు, ఉరవకొండ, తాడిపత్రి, కళ్యాణదుర్గం, రాయదుర్గం, శింగనమల నియోజకవర్గాల్లో సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ పండుగలా సాగింది. నియోజకవర్గ కేంద్రాలు, మండలకేంద్రాలతో పాటు అన్ని గ్రామాల్లోనూ పింఛన్లను అట్టహాసంగా ప్రారంభించారు. ఉరవకొండ పట్టణంలోని పాతపేట, స్వగ్రామం కౌకుంట్లలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కలెక్టర్ వినోద్‌కుమార్, అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ మేఘా స్వరూప్‌తో కలిసి పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో రూ.3వేలు ఉన్న పింఛన్‌ను రూ.4వేలుకు పెంచి మూడు నెలల బకాయిలతో కలిపి మొత్తం రూ.7వేలు ఫించన్ ఇవ్వడం జరుగుతోందన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు జరిగిన నష్టం కన్నా, గత ఐదేళ్లలో జరిగిన నష్టం, ఆర్థిక అరాచకం ఎక్కువన్నారు. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రాష్ట్రానికి ఆర్థిక భారం ఉన్నా.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఇంత పెద్దమొత్తంలో పింఛన్లను పంపిణీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీకి రూ.4,400కోట్లను ప్రభుత్వం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2,89,508మంది పింఛన్‌దారులకు రూ.197.44కోట్లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మొదటి రోజే 100శాతం ఫించన్ల పంపిణీకి చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పింఛన్ల పంపిణీని అట్టహాసంగా ప్రారంభించారు. పుట్లూరు మండలంలోని మడుగుపల్లిలో, యల్లనూరులోని ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. అలాగే కేక్ కట్ చేశారు. పామిడిలో ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌తో పాటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ పింఛన్ల పంపిణీ చేపట్టారు. గుమ్మఘట్ట మండలం రంగచేడు గ్రామంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ పింఛన్లు పంపిణీ చేపట్టారు. ఇక పలుచోట్ల కూటమి శ్రేణులు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కూడేరు మండలం గొట్కూరు, రామచంద్రపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో సీఎం, డిప్యూటీ సీఎం తోపాటు మంత్రి పయ్యావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కేక్‌లు కట్ చేసి సంబరాలు చేశారు. పింఛన్ అందుకున్న లబ్ధిదారులు ఆనందంలో మునిగిపోయారు. పంపిణీలో టీడీపీ మండలాల కన్వీనర్లు, నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, మండల అధికారులు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కౌకుంట్లలో పింఛన్ పంపిణీలో పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్


పామిడిలో పింఛన్ పంపిణీ టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్


గన్నేవారిపల్లెలో పింఛన్ పంపిణీ..


పుట్లూరులో ..


రంగచేడులో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న కాలవ భరత్


కూడేరు మండలం గొట్కూరు గ్రామంలో పాలాభిషేకం


వజ్రకరూరులో..


బెళుగుప్పలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..


పెద్దవడుగూరులో పింఛన్ పంపిణీ ..


గుత్తి మండలం గొందిపల్లిలో..


కణేకల్లులో..


కూడేరు మండలం బ్రాహ్మణపల్లిలో పాలాభిషేకం


పాతగుంతకల్లులో పింఛన్లను ఇస్తున్న గుమ్మనూరు శ్రీనివాసులు


బొమ్మనహాళ్‌లో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టీడీపీ శ్రేణులు..


అనంతపురం ఆస్పత్రిలో మిడుతూరు వాసులకు పింఛన్ ఇస్తున్న టీడీపీ నేత రమేష్‌యాదవ్


పెద్దపప్పూరులో పింఛన్ అందజేస్తున్న తెలుగుయువత నాయకులు


20వ వార్డులో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్


రాయదుర్గంలో పింఛన్లను పంపిణీలో టీడీపీ నాయకులు

దేవుడు చంద్రబాబు ..



దివ్యాంగుల పాలిట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేవుడు. ప్రస్తుత సమాజంలో దివ్యాంగుల జీవితం దుర్భరంగా ఉంది. అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు పింఛన్‌ను పెంచడం సంతోషదాయకం. పెంచిన పింఛన్‌తో దివ్యాంగులకు ఎంతో ఊరట లభించింది.

- పులివెందుల సుధాకర్, దివ్యాంగుడు, పామిడి.

మా జీవితాల్లో వెలుగులు నింపాడు



సీఎం చంద్రబాబు పింఛన్ మొత్తాన్ని పెంచి దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపాడు. నేను పుట్టుకతో వికలాంగు రాలిని, నడవలేను. చేతుల సహాయంతో ముందుకు వెళ్తూ ఉంటాను. ఎక్కడికైనా వెళ్లాలి అంటే ఒకరి సహాయం ఉండాలి. గతంలో వైసీపీ వాళ్లు కేవలం రూ. 5వేలు మాత్రమే ఇచ్చేవాళ్లు. అది ఏమాత్రం సరిపోయేది కాదు. ప్రస్తుతం చంద్రబాబు రూ. 15వేలు ఇవ్వటం చాలా సంతోషంగా ఉంది.

- బోయ సుంకమ్మ, దివ్యాంగురాలు, విడపనకల్లు

పింఛన్ పెంపు సంతోషం



చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారంలో అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంచడం ఎంతో సంతోషం కలిగిస్తోంది. ఈ డబ్బులు మాలాంటి వితంతు మహిళలకు ఎంతో ఉపయోగపడతాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు.

- పార్వతమ్మ, బసంపల్లి , శెట్టూరు మండలం

చంద్రబాబుకు రుణపడి ఉంటాం



వృద్ధులకు పింఛన్‌న రూ.4వేలు పెంచినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటాం. గతంలో ఏడాదికి రూ.250లు పెంచారు. గత మూడు నెలలు పింఛన్ కోసం ఎన్నో కష్టాలు పడ్డాం. ఇప్పుడు ఒకే సారి రూ. 7వేలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. మాలాంటి వృద్ధులకు చంద్రబాబు పెద్ద కొడుకులాగా అండగా ఉన్నాడు.

- లక్ష్మీదేవి, వృద్ధురాలు, గుంతకల్లు

చంద్రబాబు చల్లగా ఉండాలి



చంద్రబాబు ఎంతో మంది ముసలోల్లకి పింఛన్‌ను ఒకేసారి రూ. 4 వేలకు పెంచారు. ఇబ్బందుల్లో ఉన్న వారిని ఎంతో ఆదుకుంటున్నారు. ఆయన దేవుడు. చల్లగా వుండాలి.

- గంగమ్మ, వృద్ధురాలు, బూదివర్తి , బెళుగుప్ప మండలం

మేనత్త అంత్యక్రియలకు ఎమ్మెల్యే హాజరు


అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దివాకర్ రెడ్డి

తాడిపత్రి, జూలై 1: ఎమ్మెల్యే జేసీ అశ్మిత్‌రెడ్డి మేనత్త సుజాత అంత్యక్రియలకు ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి, టీడీపీ నేత జేసీ పవన్‌రెడ్డి హాజరయ్యారు. జేసీ సోదరుల సోదరి సుజాత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేది. పరిస్థితి విషమించి ఆదివారం అర్ధరాత్రి మృతిచెందారు. కోర్టు ఆదేశాలమేరకు కొన్నిరోజులుగా అనంతపురంలో ఉంటున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి, జేసీ అశ్మిత్‌రెడ్డిలు సోమవారం నిర్వహించిన అంత్యక్రియలకు హాజరయ్యారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాకర్ల రంగనాథ, చింబిలి వెంకటరమణ, చవ్వా గోపాల్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి వినతుల వెల్లువ

ఉరవకొండ,జూలై 1: పట్టణంలో పింఛన్ పంపిణీకి విచ్చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు పలు సమస్యలపై స్థానికులు వినతి పత్రాలను అందజేశారు. వీఆర్‌ఏలకు పేస్కేలు ఇవ్వాలని, గెస్ట్ ఫ్యాకల్టీ అధ్యాపకులకు గౌరవవేతనం ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ సంఘం నాయకులు మంత్రిని కలిసి సమస్యలను విన్నవించారు. పట్టణంలోని పలువార్డులలోని తాగు నీటి సమస్యను స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని మహిళలకు మంత్రి హామీ ఇచ్చారు.

జంబుగుంపల ఆర్బీకే పరిశీలన

కుందుర్పి, జూలై 1 : మండలంలోని జంబుగుంపల వీహెచ్ఏ ప్రవీణ్ సబ్సిడీ విత్తనం నగదుతో పరారైన విషయం విధితమే. దీంతో సోమవారం అతడి కోసం జిల్లా ఉద్యానశాఖ అధికారి ఫిరోజ్ ఖాన్, మండల హార్టికల్చర్ అధికారి గౌసియా, వ్యవసాయాధికారి మహేష్ ఆర్బీకే దగ్గరకు వెళ్లి చూడగా అక్కడ ప్రవీణ్ లేడు. దీంతో వారు ఆర్బీకే తలుపులుకు రైతుల సమక్షంలో నోటీసులు అంటించారు. తదుపరి విచారణ జరిపి ప్రవీణ్‌పై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

'అందరినీ ఒకేలా చూడండి సీఐ గారూ..'

యల్లనూరు, జూలై 1: అందరికీ న్యాయం ఒకేలా ఉండేవిధంగా చూడండి సీఐగారు అంటూ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రూరల్ సీఐ సుబ్రహ్మణ్యంతో పేర్కొన్నారు. తమపార్టీ వారి పట్ల ఒకరకంగా.. వేరొక పార్టీ వారి పట్ల మరోరకంగా వ్యవహరించకండి అంటూ సూచించారు. పుట్లూరులో తమ కార్యకర్త ఆచూకీ కోసం జిల్లా అంతటా వెతుకుతున్నారని, అదే దంతలపల్లిలో మా కార్యకర్త ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించుకోవడం లేదంటూ సీఐపై మండిపడ్డారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పామిడి, జూలై 1 : పట్టణంలోని నారాయణస్వామి వీధి(సంతమార్కెట్)లో చేపడుతున్న సుంకులమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు ఈశ్వర్ రూ. 50 వేల విరాళం అందజేశారు. ఆలయ నిర్వాహకులకు సోమవారం ఆ మొత్తాన్ని అందించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

విడపనకల్లు, జూలై 1: మండలంలోని పాల్తూరు గ్రామ పంచాయతీలోని ఉండబండ వీరభద్రస్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. 8 నెలలుగా స్వామి వారికి కానుకలు ద్వారా, ముడుపుల ద్వారా వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ. 9,77,500 వచ్చింది. ఈ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖా పర్యవేక్షణ అధికారి అక్కిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ఈఓ సాకే రమేష్ బాబు, పాల్తూరు పోలీస్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

గుంతకల్లుటౌన్,జూలై 1: పట్టణంలోని స్కిల్ సెంటర్‌లో నేషనల్ అకాడమీ కన్‌స్ట్రక్షన్(న్యాక్)ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ గోవిందరాజులు సోమవారం ప్రటనలో తెలిపారు. 16నుంచి 35 ఏళ్ల వయసు గల నిరుద్యోగ యువతకు ల్యాండ్ సర్వే, ఎలక్ట్రీషన్‌లో రెండు నెలలు ఉచిత శిక్షణ ఇచ్చి ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 5తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 7013858450, 9908620306 కు సంప్రదించాలన్నారు.

అనుమానాస్పద స్థితిలో విద్యుత్ ఉద్యోగి మృతి

గుంతకల్లుటౌన్,జూలై 1: పట్టణంలోని రామిరెడ్డి కాలనీలో నివాసముంటున్న దాసరి ఆంజనేయులు(37) అనే విద్యుత్ ఉద్యోగి ఆదివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య తెలిపారు. ఆంజనేయులు శనివారం రాత్రి ఛాతిలో నొప్పి ఉందని చెప్పి పడుకున్నాడు. ఉదయం ఎంతకూ లేవలేదు. కుటుంబ సభ్యులు పరిశీలించగా మృతి చెందినట్లు తెలిసింది. ఈ విషయంపై స్థానికులు సమాచారం అందించగా.. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆంజనేయులు మృతిపై అనుమానం ఉందని అతని సోదరులు చెప్పడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు అనుమానస్పదంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

పుట్లూరు, జూలై 1: మండలంలోని బాలాపురం గ్రామానికి చెందిన ఓ యువతి అదృశ్యమైనట్లు సోమవారం ఎస్ఐ హేమాద్రి తెలిపారు. ఉదయం నుంచి ఆమె కనిపించలేదు. దీంతో పలుచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాయదుర్గంలో చోరీ

రాయదుర్గం, జూలై 1: పట్టణంలోని జేఆర్ఎస్ కాలనీకి చెందిన హుస్సేన్ ఇంటిలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. రూ. 3.50 లక్షలు నగదు, వెండి వస్తువులు, ఒక గ్రామ్ గోల్డ్ రింగ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అర్ధరాత్రి 12 గంటల వరకు తామంతా ఇంటిలోనే ఉన్నామని, ఆ తర్వాత ఎదురుగా ఉన్న మరొక ఇంటిలోకి వెళ్లి నిద్రించామని ఆయన ఫిర్యాదులో తెలిపాడు. దీన్ని గమనించిన దొంగలు ఇంటికి తాళాలు పగులకొట్టి ఇంట్లోకి చొరబడి చోరీ చేశారని చెప్పారు. రాయదుర్గం అర్బన్ సీఐ శ్రీనివాసులు పోలీసులతో కలిసి ఘటన స్థలాన్ని తనిఖీ చేశారు. అనంతరం బాధితుడిఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

పరిశుభ్రతతోనే అతిసార నివారణ

యాడికి, జూలై 1: పరిశుభ్రతను పాటించడం వల్ల అతిసార వ్యాధిని నివారించవచ్చని వైద్యుడు పరమేశ్వర్ తెలిపారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన అతిసార నివారణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. దీంతో అతిసార వ్యాధిని నిర్మూలించొచ్చని చెప్పారు. ఎంఈఓ కాశప్ప, ఇన్‌చార్జి హెచ్ఎం నాగన్న, ఈఓపీఆర్డీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్యఉపకేంద్రంలో డాక్టర్ దేవరాజన్న అతిసార నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అప్పయ్య, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అతిసార వ్యాధిపై అవగాహన సదస్సు జరిగింది. తహసీల్దార్ శేషారామ్‌సింగ్, డాక్టర్ శ్రీనివాసబాబు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అతిసార సోకినట్లు తేలితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాముడు, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కూడేరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అతిసారపై అవగాహన సదస్సు నిర్వహించారు. వైద్యుడు మాట్లాడుతూ భోజనం చేసే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. శుచీ శుభ్రత కలిగిన ఆహారం భుజించాలని, కాచి వడబోసిన నీరు తాగాలని తెలిపారు. అలాగే గొట్కూరు గ్రామంలో వైద్యుడు లక్ష్మినారాయణ అతిసారపై అవగాహన కల్పించారు. కూడేరు సర్పంచు లలితమ్మ, మాజీ సర్పంచు మల్లికార్జున, అంగన్వాడీలు, హెల్త్ సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

డెంగీ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ

బెళుగుప్ప: పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులను తరిమికొడదామంటూ సబ్ యూనిట్ అధికారి తిరుపాలయ్య పిలుపునిచ్చారు. మండలంలోని శ్రీరంగాపురంలో ఆయన స్థానికులతో కలిసి డెంగీ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, వైద్య సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కారణం లేకుండా పింఛన్లు నిలిపేశారని ఫిర్యాదు

యాడికి, జూలై 1: మండలంలోని పుప్పాల గ్రామంలో 30మంది లబ్ధిదారులకు, వెంగన్నపల్లిలో 20మందికి పింఛన్ పంపిణీ చేయకుండా నిలిపివేయడంపై ఆయా గ్రామస్థులు పలువురు సోమవారం ఎంపీడీఓ సావిత్రికి ఫిర్యాదు చేశారు. పంచాయతీ కార్యదర్శి వసుంధర పుప్పాల గ్రామంలో 30 మందికి, వెంగన్నపల్లిలో 20మందికి పింఛన్లు నిలిపివేశారని తెలిపారు. దీనిపై ప్రశ్నిస్తే పై అధికారి చెప్పినట్లు చేస్తున్నామని, వారిని అడగండని నిర్లక్ష్య సమాధానం చెబుతోందన్నారు. ఏ కారణం లేకుండా పింఛన్లు ఎలా నిలిపివేస్తారని ప్రశ్నించారు. దీనిపై మండల ప్రత్యేకాధికారి రామాంజనేయులు, ఎంపీడీఓ సావిత్రి మాట్లాడుతూ సర్వర్ సరిగా పనిచేయకపోవడంతోనే కొంతమందికి పింఛన్లు పంపిణీ చేయలేదన్నారు. సర్వర్ పని చేయగానే అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు.

పింఛన్ల పంపిణీ వివాదాస్పదం

పుప్పాల గ్రామంలో పింఛన్ల పంపిణీ వివాదాస్పదంగా మారింది. ఆ గ్రామానికి చెందిన 30 మందికి, వెంగన్నపల్లిలో 20 మందికి పింఛన్లను పంపిణీ చేయకుండా కొందరు అధికారులపై ఒత్తిడి తీసుకురావడంతో వివాదం నెలకొంది. పింఛన్ పంపిణీ కోసం అధికారులు పోలీసు బందోబస్తు మధ్య గ్రామంలో అర్ధరాత్రి వరకూ ఉన్నారు. గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి పుప్పాల గ్రామానికి వచ్చి వివాదాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. దీంతో పోలీసు బందోబస్తు నడుమ రాత్రి11 గంటల తరువాత పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. లబ్ధిదారులకు పింఛన్ అందడంతో వివాదం పరిష్కారమైంది.

పట్టణ సీఐగా ఇస్మాయిల్

తాడిపత్రి, జూలై 1: పట్టణం లోని పోలీస్‌స్టేషన్‌లో సీఐగా ఇస్మాయిల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ స్థానంలో పనిచేస్తున్న నాగేంద్రప్రసాద్ దీర్ఘకాలిక సెలవులో వెళ్లడంతో అనంతపురంలోని సీసీఎస్‌లో పనిచేస్తున్న ఇస్మాయిల్‌ను నియమించారు. దీంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. నూతన సీఐకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

బొమ్మనహాళ్, జూలై 1: ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని టీడీపీ యూత్ నాయకుడు సోమనాథ్‌గౌడ్ సూచించారు. మండలంలోని గోవిందవాడ గ్రామంలో సోమవారం ఉపాధిహామీ పథకం కింద మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గోవిందవాడ క్రాస్ నుండి గ్రామంలో వరకు 400 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

గుంతకల్లుటౌన్,జూలై 1: పట్టణంలోని రోటరీ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో సోమవారం రోటరీ క్లబ్ వారు డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులను శాలువాలు, పూలమాలతో సత్కరించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శివానంద, శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజానికి వైద్యులు అందిస్తున్న సేవలు మరవలేనివన్నారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్‌అధ్యక్ష, కార్యదర్శులు, రోటరీయన్లు పాల్గొన్నారు.

ఉరవకొండ: పట్టణంలోని లయన్స్ క్లబ్ యోగా సెంటర్‌లో క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులను సత్కరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జయకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

పామిడి : పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ ఆధ్వర్యంలో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎన్‌సీసీ ఆఫీసర్ వై రామాంజనేయులు వైద్యులను సత్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థులు వైద్యులకు గౌరవవందనం చేశారు.

పాము కాటుతో యువకుడి మృతి

పుట్లూరు, జూలై 1: మండలంలోని కడవకల్లు గ్రామంలో వెంకటరాముడు (28) అనే యువకుడు పాముకాటుకు గురై మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. సుబ్బరాయుడు, ఆదిలక్ష్మికి ముగ్గురు కుమారులు ఉన్నారు. ఆఖరి కుమారుడు వెంకటరాముడు గొర్రెలు కాస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆదివారం అర్ధరాత్రి ఆయన బహిర్భూమికి అరటి తోటలోకి వెళ్లాడు. అక్కడ కట్లపాము కాటు వేసింది. గమనించిన అతను పామును చంపేసి ఇంటికి వచ్చి విషయం కుటుంబ సభ్యులకు తెలిపి పడుకున్నాడు. తెల్లవారేసరికి విగతజీవిగా కనిపించాడు. తల్లిదండ్రులు బోరున విలపించారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

మహిళ ఆత్మహత్య

గుంతకల్లుటౌన్ ,జూలై 1: పట్టణంలోని బీరప్ప కాలనీలో కృష్ణవేణి(25)అనే మహిళ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. టూటౌన్ పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. బీరప్ప కాలనీలో నివాసముంటున్న హనమంతుకు కృష్ణవేణితో ఐదేళ్ల క్రితం వివాహం అయ్యింది. వీరికి పిల్లలు లేరు. కృష్ణవేణి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో సోమవారం మనస్థాపం చెందిన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గణేష్ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తికి గాయాలు

పట్టణంలోని కసాపురం రోడ్డులో రైలు ట్రాక్ దాటుతుండగా రైలు ఢీ కొని బసవరాజు అనే వ్యక్తి తీవ్రంగా పడ్డాడు. ఈ ప్రమాదంలో అతని ఎడమకాలు పాదం తెగింది. స్థానికులు అతన్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన అనంతపురానికి తరలించారు. అతడిది బళ్లారి జిల్లా గుగ్గిరెడ్డి గ్రామం అని జీఆర్పీ పోలీసులు తెలిపారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గుత్తిరూరల్: మండలంలోని ఎంగిలిబండ గ్రామశివారులోని 67వ జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున బైక్ అదుపు తప్పి బోల్తా పడడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గుంతకల్లుకు చెందిన చంద్రశేఖర్ రాయలచెరువు నుంచి గుంతకల్లుకు బైక్‌లో వెళ్తుండగా ఎంగిలిబండ వద్ద అదుపు తప్పి బోల్తా పడ్డాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గుర్తించి గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం అనంతపురానికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేప్పట్టారు.

టీడీపీ నాయకుడికి..

యల్లనూరు: మండల సరిహద్దులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో వెన్నపూసపల్లికి చెందిన టీడీపీ నాయకుడు భైరవేశ్వర్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్వగ్రామం నుంచి కడపజిల్లాలోని సింహాద్రిపురానికి బైక్‌పై వెళుతుండగా ప్రమాదం జరిగింది. చికిత్స నిమిత్తం పులివెందుల ఆసుపత్రికి తరలించారు.